**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ 04-03-2025 సమయం 18.10 గంటలు**

**<u>ముఖ్యాంశాలు</u>**

**1. స్వయం సమృద్ధ భారత లక్ష్యం కోసం సంస్కరణల వేగం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.**

**2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలుసుకుని రాష్ట్రానికి చెందిన నిత్యావసర సరుకుల పంపిణి చర్చించారు.**

**3. సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.**

**4. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట ఎస్ఎల్బిసి సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించే చర్యలు ఈరోజు 11వ రోజు కూడా తీవ్ర స్థాయిలో కొనసాగాయి.**

**<u>PM WEBNAR:</u>**

**ప్రభుత్వం స్వయం సమృద్ధ భారత ధృక్పధంతో పని చేస్తున్నదని, సంస్కరణలను వేగవంతం చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. గత 10 సంవత్సరాలుగా ఆర్థిక క్రమశిక్షణ, సంస్కరణలు, పారదర్శకత, సమ్మిళిత అభివృద్ధిపై దేశం స్థిరమైన నిబద్దతను చాటిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రాముఖ్యం గురించి మాట్లాడుతూ... ప్రధానమంత్రి దేశ ఆర్థిక వృద్ధిలో MSME లు పరిణామ పూర్వక పాత్ర నిర్వహిస్తున్నాయని చెప్పారు. MSME లు వృద్ధిలో నిర్వహిస్తున్న పురోగమన పాత్రపై జరిగిన**

బడ్జెట్ అనంతర వెబ్ నార్ లలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ అభివృద్ధిలో సుస్థిర విధానం, మంచి వ్యాపార వాతావరణం ముఖ్యమని అన్నారు.

సౌండ్ బైట్ ... ప్రధానమంత్రి

జన్ విశ్వాస్ 2వ బిల్లుపై ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. బడ్జెట్ లో తయారీ ఎగుమతులు పెంచేందుకు ముఖ్యమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

<u>**CM-JOSHI:**</u>

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలను చర్చించారు. రాష్ట్ర పౌర సరఫరాలు, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఆయన వెంట ఉన్నారు. తెలంగాణలో ప్రజలకు నిరంతరాయంగా నిత్యావసర వస్తువుల సరఫరా చేసేందుకు సహకారం అందించాలని వారు కేంద్ర మంత్రిని కోరారు. ధాన్యం సేకరణ, పెండింగ్ బకాయిల గురించి కూడా కేంద్ర మంత్రితో చర్చించారు.

<u>**భట్టి విక్రమార్క సమీక్ష**</u>

సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. దేవాలయాలను పునరుద్ధరించే పనులను పురావస్తు శాఖ చేపట్టాలని భట్టి విక్రమార్క

సూచించారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు.

## ఆకస్మిక తనిఖీ

సికింద్రాబాద్ లోని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ లో ఉన్న రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. ముందస్తు సమాచారం లేకుండా విధులకు హాజరు కాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈ ని ఆదేశించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను మంత్రి పరిశీలించారు.

పిటిసి, సంగారెడ్డి

## CEC-CEO:

ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు పారదర్శకంగా పనిచేసి చట్టపరమైన అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ కోరారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారుల రెండు రోజుల సమావేశం ఈరోజు ఢిల్లీలో ప్రారంభమైంది. రాజకీయ పక్షాలకు అందుబాటులో ఉండాలని, స్పందించాలని జ్ఞానేశ్ కుమార్ ఈ సందర్భంగా ఎన్నికల అధికారులను కోరారు. అంశాల వారిగా తీసుకున్న చర్యల నివేదికను ప్రతి ముఖ్య ఎన్నికల అధికారి ఈనెల 31 లోగా సంబంధిత ఉప ఎన్నికల కమిషనర్ కు అందజేయాలని కూడా

కోరారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదయ్యే విధంగా చూడాలని కూడా అధికారులకు సూచించారు.

**COUNTING:**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 21 వేలకు పైగా ఓట్ల చెల్లకుండా పోయాయి. ఈరోజు రెండవ రోజు కూడా ఆ స్థానంలో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. 2 లక్షల 10 ఓట్ల లెక్కింపును సిబ్బంది పూర్తి చేశారు. బ్యాలెట్ పత్రాలపై పొరపాటుగా నమోదు చేయడంతో 21 వేలకు పైగా ఓట్లు చెల్లకుండా పోయాయి. ప్రస్తుతం టి. జీవన్ రెడ్డి కాంగ్రెస్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ స్థానంలో కాంగ్రెస్, బిజెపి పరస్పరం గట్టిగా పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ తరుపున వి.నరేందర్ రెడ్డి. బిజెపి అభ్యర్థి సి. అంజిరెడ్డి పోటీలో ఉన్నారు. ఉపాధ్యాయులు బిజెపిపై విశ్వాసం ఉంచారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్**

వికారాబాద్ జిల్లా, కొత్తగడి సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉపాద్యాయుల వేధింపులతో  పాఠశాల భవనం మీది నుండి దూకి తబిత అనే పదవ తరగతి విద్యార్థిని కాలు విరిగిన ఘటనపై వెంటనే నివేదిక సమర్పించాలని బీసీ కమిషన్, జిల్లా కలెక్టర్ ను, సాంఘీక సంక్షేమ విద్యా సంస్థ కార్యదర్శిని ఆదేశించింది. ఈ ఘటనపై క్షుణ్ణంగా విచారణ జరిపి 10 రోజుల్లోగా నివేదిక అందజేయాలని ఆదేశించారు.

పిఎస్

**SLBC:**

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఉన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో చిక్కుపోయిన వారి ఆచూకీ కోసం ఈరోజు 11వ రోజు కూడా ముమ్మరంగా అన్వేషణ కొనసాగింది. సాధ్యమైనంత త్వరగా దెబ్బతిన్న కన్వేయర్ బెల్ట్ తిరిగి పని చేస్తుందని అధికారులు తెలిపారు. చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు 3 షిఫ్టుల్లో చర్యలు కొనసాగుతున్నా ఎటువంటి ఫలితం కనిపించడం లేదు. శిథిలాల తొలగింపు, నీటిని తోడే పని కొనసాగుతున్నట్లు అధికారి ఒకరు తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రతినిధి విజయ్ కుమార్ అందిస్తున్న మరిన్ని వివరాలు

సౌండ్ బైట్ ... ప్రతినిధి విజయ్ కుమార్

**BRS MLA's:**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించే అంశాన్ని త్వరగా పరిష్కరించేలా శాసనసభ స్పీకర్ కు ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై విచారణ అనంతరం సుప్రీంకోర్టు కేసును ఈనెల 25కు వాయిదా వేసింది. ఈనెల 22 లోగా స్పందనలు సమర్పించాలని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. బిఆర్ఎస్ తరుపున ఎన్నికై తర్వాత కాంగ్రెస్ లో చేరిన వారిని అనర్హులుగా చేయాలని కోరుతూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు, శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన శాసనసభ్యులకు, శాసనసభ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.